| | | |
|---|---|---|
| విను మీ సంసారం బను<br>వననిధిలో మునిఁగి కర్మవాంఛలచే వే<br>దనఁ బొందెడు వానికి వి (1.131)<br>ష్ణుని గుణవర్ణనము తెప్ప సుమ్ము మునీంద్రా | **పోతన భాగవతం**<br>**పద్యం** 30 | నిగమములు వేయుఁ జదివిన<br>సుగమంబులు గావు ముక్తి సుభగత్వంబుల్<br>సుగమంబు భాగవతమను (1.61)<br>నిగమంబుఁ బఠింప ముక్తి నివసనము బుధా |

మాఱుపడంగలేని యసమర్థుల సుప్తుల నస్త్రవిద్యలం
దేఱని పిన్న పాపల వధించె నిశీథమునందుఁ గ్రూరుఁడై,
పాఱుఁడె వీఁడు పాతకుఁడు, ప్రాణభయంబున వెచ్చ నూర్చుచుం
బాఱెడి వీనిఁ గావుము కృపామతి నర్జున! పాపవర్జనా!

(1.154)

(ఖాళీలో/వెనుక పద్యమును మరల వ్రాయుము/Use space to write padyam again)

భక్తి గలుగ రజస్తమోగుణ ప్రభూతంబులైన కామలోభాదులకు వశంబుగాక చిత్తంబు సత్త్వగుణంబునఁ బ్రసన్నంబగుఁ
బ్రసన్న మనస్కుండైన ముక్త సంగుండగు ముక్త సంగుండైన నీశ్వర తత్త్వజ్ఞానంబు సిద్ధించు (1.58)

| పదములు | సాధన | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సోమ (Mon) | | | | | | | | | |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| | మంగళ (Tue) | | | | | | | | | |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| | బుధ (Wed) | | | | | | | | | |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| | గురు (Thu) | | | | | | | | | |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| | శుక్ర (Fri) | | | | | | | | | |
| | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| (పద్యమునుండి కొన్ని ముఖ్యమైన/కష్టమైన పదములను వ్రాయుము.<br>*Write in the box important/difficult words from padyam.)* | (సాధన చేసిన ప్రతిసారి గుర్తు పెట్టుము. *Tick every time you practice.)* | | | | | | | | | |

ధనము వీథిఁబడిన దైవవశంబున, నుండుఁ బోవు మూలనున్ననైన, నడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు (7.49) నీ పాదాబ్జము బ్రహ్మపూజ్యము... (1.249)

ఎఱుక గలవాఁడు హరిసేవకుం బ్రయత్నంబు సేయందగుఁ; గాలక్రమంబున సుఖ దుఃఖంబులు ప్రాప్తంబు లయినను హరిసేవ విడువం దగదు; (1.101) పరులెవ్వరు? దా మెవ్వరు?... (7.69)

విశ్వజన్మస్థితి విలయంబు లెవ్వనివలన నేర్పడు.... అతనిఁ గోరి చింతించెద (1.34) పలికెడిది భాగవతమఁట, పలికించెడి వాఁడు... (1.18)